ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


కేయూలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సమ్మయ్య, విద్యార్థులు


మడికొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ సంఘం సభ్యులు


కాజీపేట జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు

కేయూ క్యాంపస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ గాదె సమ్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1950, నవంబర్ 26న భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. రాజ్యాంగ ఫలాలు అందరికి సమానంగా అందాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, ఆదర్శాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కేఎంసీ, ఎంజీఎం ఆస్పత్రుల వైద్యులు డాక్టర్ రామ్మోహన్, ఫార్మసీ కళాశాల విద్యార్థులు స్నేహ, స్ఫూర్తి, తిరుపతి, విఘ్నేష్, శ్రావణి, శివాని, మనీషా తదితరులు పాల్గొన్నారు.

అల్‌మాల స్టూడెంట్స్ ఆధ్వర్యంలో..

కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్యా కేంద్రం ఆవరణలో అల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కేయూ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య, కొంగర జగన్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 46వ డివిజన్ మడికొండలోని అంబేడ్కర్ విగ్రహానికి, రాంపూర్ చౌరస్తాలోని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు ఎడబోయిన ప్రభాకర్, మునిగాల విలియం మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26వ తేదీన డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిపాదించి అమలులోకి తెచ్చారని గుర్తుచేశారు. రాజ్యాంగం ద్వారానే దేశంలో పరిపాలన జరుగుతోందని వివరించారు. భారత రాజ్యాంగ ఔన్నత్యం చాలా గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ మద్దెల ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జానపట్ల సారయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొప్పుల ఎల్లయ్య, రిటైర్డ్ ఆర్మీ జవాన్ రొడ్డ దయాకర్, దుబాషి పద్మరావు, వంగల శరత్, శ్రవణ్, మూల ప్రశాంత్, ముప్పిడి రమేష్, మద్దెల కుమార్, మునిగాల కరుణాకర్, తప్పెట సారయ్య, అలువాల సాంబరాజు, కడారి దేవయ్య, మునిగాల డానియల్, అంబేడ్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


హన్మకొండ: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

కాజీపేట జంక్షన్‌లో..

కాజీపేట రూరల్: 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కాజీపేట ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కాజీపేట కమర్షియల్ అండ్ ఆపరేటింగ్ బ్రాంచి సెక్రటరీ, సికింద్రాబాద్ డివిజన్ ఏడీఎస్ కేఎన్.రావు, ప్రెసిడెంట్ కుమారస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం 1949, నవంబర్ 26న అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. అయినా ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీల బతుకులు మారలేదని, రిజర్వేషన్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు ఎంఎల్.నారాయణ, జక్రియ, ధన్‌రాజ్, మోతీలాల్, భిక్షపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎన్పీడీసీఎల్‌లో..

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం జరుపుకున్నారు. అధికారులు, ఉద్యోగులతో టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బీ.వెంకటేశ్వర్ రావు, పీ.మోహన్‌రెడ్డి, వీ.తిరుపతి రెడ్డి, సీజీఎంలు సదర్‌లాల్, అశోక్ కుమార్, మధుసూదన్, మోహన్‌రావు, రాజు చౌహాన్, రవీంద్రనాథ్, కేఎస్.గుట్ట, కిషన్, అశోక్, సెక్రటరీ కే.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వడ్డేపల్లి చెరువులో పునీత్ సాగర్ అభియాన్



కాజీపేట రూరల్: 76వ ఎన్‌సీసీ డేను పురస్కరించుకొని కాజీపేట ఫాతిమానగర్ బిషప్ బెరెట్టా స్కూల్ ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ జయప్రతాప్ రెడ్డి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛమైన నీటి వనరులను ప్రోత్సహించేందుకు ఆ దిశగా యువతను నిమగ్నం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమమే పునీత్ సాగర్ అభియాన్ అని వివరించారు. ఎన్‌సీసీ అధికారి భవాని మాట్లాడుతూ పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం రెండేళ్ల క్రితం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇప్పటి వరకు వందల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను 12లక్షలకు పైగా ఎన్‌సీసీ కేడెట్లు సేకరించారని తెలిపారు. ఈమేరకు కాజీపేట వడ్డేపల్లి చెరువులో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శుభ్రం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్టెనిస్‌లా రెడ్డి, ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై వాకర్స్ శ్రమదానం



కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని వడ్డేపల్లి ట్యాంక్‌బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం శ్రమదానం చేశారు. దారిని కమ్మేసి ఇబ్బందులకు గురిచేస్తున్న సర్కార్ తుమ్మ చెట్లను తొలగించారు. కార్యక్రమంలో మహమూద్ అలీ, నర్సింహారావు, రవీందర్ రెడ్డి, రాజేష్, మెజిషియన్ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్వేతార్క వన భోజనాలు



కాజీపేట: కాజీపేట మండలం టేకులగూడెం గ్రామ శివారులోని మామిడితోటలో భక్తులతో కలిసి శ్వేతార్క మూలగణపతి దేవాలయ కార్యకర్తలు ఆదివారం కార్తీక వన భోజనాలు చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో పండితులు మహాశివుడికి అభిషేకాలు, అర్చనలు, తులసి చెట్టు కింద సామూహిక రమాసమేత సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్తీక వనభోజనాల విశిష్టతలపై భక్తులకు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణ శర్మ అనుగ్రహ భాషణం చేశారు. పూజలో డీసీపీ బెదరకోట జనార్దన్, డాక్టర్ వైద్యం గౌతమ్, జంగా సుజాత, సాయికృష్ణ శర్మ, శ్రీనివాస్ శర్మ, గంగుల రాజిరెడ్డి, దేవులపల్లి సదానందం, రవి, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

రూ.20,450 నగదు స్వాధీనం



రామన్నపేట: ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని రెమిడి రాజు ఇంట్లోని పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. రెమిడి రాజు, రచ్చ రమేష్, రఘుపతి, ఎం.మహేందర్, బైరెడ్డి వెంకటరెడ్డి, రుద్రోజు శంకర్, అంకం గోపాల్‌ను అరెస్టు చేసి, వారి నుంచి 20,450 నగదుతో పాటు ఏడు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ వివరించారు.

అవినీతి రహిత పాలన అందిస్తా



ఖిలా వరంగల్: తూర్పు నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలనను అందిస్తానని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి చింతల అనిల్ అన్నారు. వరంగల్ శివనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదల పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను బరిలో ఉన్నానని చెప్పారు. ప్రజల ప్రధాన సమస్యలనే తన ఎజెండాగా తీసుకుని మేనిఫెస్టో రూపొందించినట్లు వివరించారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో క్రేన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ఓటు వేయడం పౌరుల బాధ్యత


ఓటుపై చైతన్యం కల్పిస్తున్న శేషు, విద్యార్థులు

విద్యారణ్యపురి: ఓటు వేయడం ప్రతీ పౌరుడి బాధ్యత అని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అన్నారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఓటుహక్కుపై చైతన్య కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో విద్యావంతులు ఎక్కువగా ఉన్న చోట 50నుంచి 60శాతం మాత్రమే ఓట్లు పోల్ కావడం శోచనీయమని వాపోయారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా గొప్పదని కొనియాడారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తిరుణహరి శేషు సూచించారు.

మద్యం స్వాధీనం


కాజీపేట పోలీసులు పట్టుకున్న మద్యం బాటిళ్లు

కాజీపేట: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో మద్యం తరలిస్తుండగా అరూరి నాగరాజు (29) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు తెలిపారు. సీఐ కథనం ప్రకారం చిల్పూర్ మండలం నష్కల్ గ్రామానికి చెందిన నాగరాజు.. బీర్లు, 12 క్వార్టర్ బాటిళ్లను రవాణా చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

హైదరాబాద్‌తో పోటీపడి నిధులు తెచ్చా


సగరుల సమ్మేళనంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్


బీఆర్‌ఎస్‌లోకి నాయకులను ఆహ్వానిస్తున్న వినయ్‌భాస్కర్

- బీఆర్‌ఎస్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ: హైదరాబాద్‌తో పోటీపడి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులతో పాటు పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించానని బీఆర్‌ఎస్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గుర్తుచేశారు. హనుమకొండ 5వ డివిజన్, రెడ్డికాలనీలోని ఏజీఆర్ గార్డెన్‌లో హనుమకొండ జిల్లా సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో సగరుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వప్నం కోసం ప్రజలతో కలిసి పోరాడానని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, రూ.75 కోట్లతో కాజీపేట రైల్వే బ్రిడ్జి లాంటి అనేక అభివృద్ధి పనులు చేశానని వివరించారు. కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, సగర భగీరథ ఆత్మగౌరవ భవన చైర్మన్ ఆస్కాని మారుతి, కార్పొరేటర్లు నెక్కొండ కవిత, గుంటి రజిత, మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, నలుబోలు సతీష్, ఎంజాల మల్లేషం, నాయకులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డకు బీసీల మద్దతు

హన్మకొండ: బీసీలంతా కలిసి బీసీ బిడ్డకు మద్దతు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని విష్ణుప్రియ గార్డెన్స్‌లో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమ్మేళనంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్ రాజు, కోరబోయిన సాంబయ్య పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు కృషి..

రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తానని వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ స్నేహనగర్‌లోని ఎస్వీ.కన్వెన్షన్ హాల్‌లో రెడ్డి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పశ్చిమ ఎన్నికల ఇన్‌చార్జ్ మర్రి యాదవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఖత్రి మిత్ర మండలి, ఎస్‌ఎస్‌కే సమాజ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కుల సంఘాలు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కే.సాంబయ్య, జనార్దన్ పటేల్, శిరీష్, నీలం సుహాస్ పాల్గొన్నారు.

అసమర్థ పాలనకు చరమగీతం పాడాలి

- బీజేపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు


శివనగర్‌లో మాట్లాడుతున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

ఖిలా వరంగల్: అవినీతి, అక్రమాలు, అసమర్థ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని బీజేపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. పార్టీ నేత గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో ప్రదీప్‌రావు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు తూర్పులో మనుగడ లేదని ఆరోపించారు. కొత్త నాయకుడిని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 40ఏళ్ల కాంగ్రెస్ పాలన, 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనను చూసి ప్రజలు విసుగు చెందారని అన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రదీప్‌రావు కోరారు.

పిల్లలతో భిక్షాటన చేయించడం నేరం


పిల్లలను అప్పగిస్తున్న ఆర్పీఎఫ్, చైల్డ్‌లైన్ సిబ్బంది

కాశిబుగ్గ: పిల్లలతో భిక్షాటన చేయించడం నేరమని వరంగల్ జిల్లా చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ రోహన్ అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు పిల్లలు ఆదివారం భిక్షాటన చేస్తున్నారని 1098 చైల్డ్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు రావడంతో తాము అక్కడికి చేరుకుని ఆర్పీఎఫ్ ఏఎస్ఐ ఎంవీ.రావు సహకారంతో వారిని చేరదీసి సీడబ్ల్యూసీ ఎదుట హాజరు పరిచినట్లు తెలిపారు. అనంతరం, పిల్లల తల్లిదండ్రులను పిలిపించి పిల్లలతో భిక్షాటన చేయించొద్దని హెచ్చరించి, వారిని పాఠశాలకు పంపించాలని సూచించినట్లు చెప్పారు. రోహన్ మాట్లాడుతూ పిల్లలతో భిక్షాటన చేయించడం జువైనల్ జస్టిస్ యాక్ట్ -2015 చట్టం ప్రకారం నేరమని అన్నారు.

నియంత తరహా పాలన పోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

నయీంనగర్: తెలంగాణలో ఓటమి భయంతో కేసీఆర్ అనేక వాగ్దానాలు చేస్తున్నారని, ఈక్రమంలో రాష్ట్రంలో నియంత తరహా పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రావాలని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్లు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నేడు కేసీఆర్ కుటుంబం ఓటమి భయంతో నైరాశ్యంలోకి వెళ్లి రోజుకో మాట, పూటకో ప్రకటన చేస్తోందని విమర్శించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రూ.వేల కోట్లు అప్పనంగా ఇస్తూ నిజమైన రైతులకు సబ్సిడీలు ఎత్తివేసి వారి నడ్డి విరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు మాట్లాడుతూ సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కు ముస్లింలు అండగా నిలవాలని కోరారు. వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సేవాసమితి రాష్ట్ర నాయకులు చిలకమర్తి రాంరెడ్డి, బీసీ సేవాసమితి రాష్ట్ర నాయకులు వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా జ్వాలాతోరణం


జ్వాలాతోరణంలో పాల్గొన్న భక్తులు

వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్ రోడ్డులోని కాశీ విశ్వేశ్వర దేవస్థానం(ఆకారపు గుడి)లో, రామన్నపేట రామలింగేశ్వర ఆలయాల్లో వేర్వేరుగా ఆదివారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాలను కనులపండువగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం అనంతరం నిర్వహించిన జ్వాలా తోరణ కార్యక్రమంలో ఆకారపు హరీశ్‌కుమార్, ఈఓ వెంకట్రావ్, అర్చకుడు లంక శివకుమార్ పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో వ్రతం


వ్రతం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు


వ్రతంలో పాల్గొన్న దంపతులు

హన్మకొండ కల్చరల్: హనుమకొండలోని ఏసిషియన్ మాల్ వెనుక గల సాయిబాబా మందిరంలో ఆదివారం సాయి వ్రతం, సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఉదయం నుంచి బాబాకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి సత్య వ్రతాలు చేశారు. 150మంది దంపతులు పాల్గొని వ్రతం ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరగోపాల్, ధర్మకర్తలు రమేష్, సదానందం, నిమ్మల శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

అరూరి రమేశ్ గెలుపు పక్కా


వరంగల్: అరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయకులు


మడికొండ : ప్రచారంలో అరూరి రమేష్ సతీమణి కవిత, కార్పొరేటర్ సరోజన

వరంగల్: వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రమేశ్ మూడోసారి గెలవడం పక్కా అని స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన అన్నారు. బాలాజీనగర్, ఎస్ఆర్‌నగర్‌లలో ఆదివారం ఇంటింటా ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో అరూరిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, నాయకులు కేతిరి రాజశేఖర్, స్టాలిన్, ఆసీఫ్, సత్యం, ప్రభాకర్, రమేష్, షంషు, అశోక్, సరోజన, సరిత పాల్గొన్నారు.

ముమ్మరంగా నాయకుల ప్రచారం

వర్ధన్నపేట: ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారాలు ముమ్మరం చేశారు. ఆదివారం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించారు. వర్ధన్నపేటలో 11 డివిజన్ కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు కాలనీల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు.


పర్వతగిరి : యాదవ సంఘం సభ్యులతో బీఆర్‌ఎస్ నాయకులు

ఈగ మల్లేశం సమక్షంలో పార్టీలో చేరిక

కాజీపేట మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర బీసీఎల్ కార్యదర్శి బత్తిని రమేష్‌గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా వాణిజ్య సెల్ సంయుక్త కార్యదర్శి కటకం కుమారస్వామి బీఆర్‌ఎస్ నేత ఈగ మల్లేశం సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

అరూరి గెలుపునకు కృషి చేయాలి

పర్వతగిరి: వర్ధన్నపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం యాదవ సంఘం సభ్యులు కృషి చేయాలని జిల్లా యాదవ సంఘం నాయకుడు చీమల భిక్షపతి కోరారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం సభ్యులను ఆదివారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అరూరి అగ్రస్థానంలో నిలిపారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్‌యాదవ్, బండి సాయిలు, మస్తుర్తి కుమారస్వామి, దొనికి కొమురయ్య, జంగా వీరమల్లు, సకినాల వెంకన్న, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో ప్రచారం

మడికొండ: అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కవిత మడికొండలోని 46వ డివిజన్‌లో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్, గోపనబోయిన రాజు, సాంబరాజు, గాండ్ల భిక్షపతి, రాసమల్ల వెంకటస్వామి, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మడికొండ: డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో కాజీపేట మండల అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి రాఘవరెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో తరాలపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, కట్ట శ్రీనివాస్, కృష్ణంరాజు, చరణ్‌రాజ్, రాజ్‌కుమార్, గణేష్, జీవన్‌రెడ్డి, నవీన్, వినయ్, శ్రవణ్, రాజేష్‌కుమార్, క్రాంతి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.